@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శనివారం, 18 నవంబర్ 2023 | పేజీలు: 04



## ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితుల్లో లేరు

- నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటుండ్రు
- స్థానికుడి గెలుపు లింగాల మండలం మొదలు
- సైనికుడు ఏం కోరుకోడు... దేశ ప్రజల రక్షణ తప్ప..
- వంశీకృష్ణ ఏం కోరుకోడు... అచ్చంపేట ప్రజల రక్షణ తప్ప

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)
-చారకొండ వెంకటేష్ నవంబర్ 17:

ప్రజలు బీఆర్ఎస్‌ని నమ్మే పరిస్థితుల్లో లేరని.. రానున్న ఎన్నికల్లో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ అన్నారు. లింగాల మండలంలో రోజురోజుకు పట్టు కోల్పోతున్న ఫామ్ హౌస్ దొంగా, గుప్త నిధులు రాజ, గుండా బాలరాజు అని విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...

2



## మార్పు కోసం.. మధుయాష్కీ

- కాలనీ ప్రెసిడెంట్‌ను నేనొచ్చాక బెదిరింపులుండవు
- ఎల్‌బీ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

హైదరాబాద్/ నేటి ఫోకస్ న్యూస్-నవంబర్ 18:

**లింగోజిగూడ డివిజన్‌లో** జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మార్పు కోసం మధుయాష్కీ గౌడ్ కార్యక్రమానికి డివిజన్ ప్రెసిడెంట్ మల్లారపు శ్రీనివాస్,డివిజన్లోని అన్ని కాలనీల ప్రెసిడెంట్లు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సమయం లేకపోవడం వల్ల మీ అందరిని కలవలేక పోయినా, అయిపోయాక మీ ఆశీస్సులతో మిగతా 2లో..





## కాంగ్రెస్ పాలనలో కబ్జాలు దందాలు

- పైరవీకారులదే హవా..
- ధరణి పోర్టల్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు
- కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..
- వచ్చే రోజుల్లో మరింత అభివృద్ధి
- కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనను ఎవరూ మర్చిపోవద్దు..
- సీఎం కేసీఆర్..

నేటి ఫోకస్ న్యూస్,
కరీంనగర్-నవంబర్17:

పైరవీకారులు, దళారీలు, భూకబ్జాల దందాతో కాంగ్రెస్ వస్తుంది.. దయచేసి రైతులు అప్రమత్తంగా ఉండాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మిగతా 2లో..



## అధికారంలోకి రాగానే కులగణన



- ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం
- మహిళల ఖాతాల్లో 2500 వేస్తాం..
- బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే..
- ప్రజల తెలంగాణ దొరలచేతుల్లో బందీ
- వరంగల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్

2

## మేనిఫెస్టో విడుదల

### మొత్తం 37 అంశాలతో మేనిఫెస్టో ప్రకటన

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్17:

తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదలైంది. శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మేనిఫెస్టోను విడుదల చేశారు. మొత్తం 37 అంశాలతో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదలైంది. తమ మేనిఫెస్టో తెలంగాణ ప్రజలకు అంకితమని ఖర్గే స్పష్టం చేశారు. సర్వమతాలకు కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ పత్రమని.. హిందువులకు భగవత్ గీత , ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్‌లకు బైబిల్ తమ మేనిఫెస్టో అని ఏఐసీసీ మిగతా 2లో..



## బీఆర్ఎస్ ప్రజలను నమ్ముకుంది

- ఢిల్లీ నేతలను నమ్ముకున్న కాంగ్రెస్, బీజేపీ..
- డిసెంబరు 3న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు
- కాంగ్రెస్ హయాంలో కరెంటు ఉంటే వార్త..
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు పోతే వార్త

మంచిర్యాల జిల్లాలో రోడ్‌షోలో కేటీఆర్
నేటి ఫోకస్ న్యూస్, మంచిర్యాల-నవంబర్17:

డిసెంబరు 3న బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు ఉంటే వార్త.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు పోతే వార్తని తెలిపారు. మిగతా 2లో..

## పథకాల పేరుతో కాంగ్రెస్ మోసం

### తెలంగాణలో కూడా మోసం చేయాలని కుట్రలు: మంత్రి హరీశ్‌రావు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్17:

**ఐదు గ్యారంటీలతో కర్ణాటక** ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలతో మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ పార్టీ పాలనలో కర్ణాటక ప్రజలు నరకం చూస్తున్నారన్నారు. పాత పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాతర వేస్తున్నదని, పిల్లలకు ఇచ్చే స్కాలర్‌షిప్‌ల్లో కూడా కోత పెట్టిందని విమర్శించారు. అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడం లేదన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తికతోపాటు పలువురు నేతలు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ మాట్లాడుతూ మిగతా 2లో..



నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.

ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

## కాంగ్రెస్ పాలనలో
# కబ్జాలు దందాలు

(మొదటి పేజీ తరువాయి..)

పాల్గొని గంగుల కమలాకర్‌కు మద్దతుగా ప్రసంగించారు. ధరణి పోర్టల్ ద్వారా అద్భుత ఫలితాలు వచ్చాయి. భూముల పంచాయితీలు తగ్గాయి. మునుపటి లాగా పైరవీకారులకు, దళారులకు ఆస్కారం లేకుండా పోయింది. రైతుబంధు డబ్బులు ధరణి పోర్టల్ ద్వారా మీ ఖాతాలో వచ్చి పడుతున్నాయి. మీరు పెట్టుబడికి వాడుకుంటున్నారు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ ధరణి రద్దు చేస్తామని మాట్లాడుతోంది. ధరణి రద్దు చేస్తే అడ్డగోలుగా లంచాలు, పైరవీకారులు, దళారులు. కాంగ్రెస్‌కు అధికారం వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తరట. మరి రైతుబంధు డబ్బులు ఎలా వస్తాయి. మళ్లా పైరవీకారులు, దళారులు.. మళ్లీ మొదటికి వస్తది అని కేసీఆర్ తెలిపారు. వడ్లు పండించడంలో తెలంగాణ పంజాబ్‌ను దాటిపోయి దేశంలో నంబర్ వన్ అయిందని కేంద్రం ప్రకటించింది. పంటలు దిగుబడి పెంచి, ఆదాయం పెంచి పేదలను ఆదుకుంటూ ముందుకు పోతుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డు పడుతున్నారు. రైతులోకం సిరీయస్‌గా ఆలోచించాలి. రాష్ట్రాన్ని ఆర్థికంగా పటిష్టం చేశాం. వ్యవసాయాన్ని పటిష్టం చేశాం. రైతుల ముఖాలు వెలుగుతున్నాయి, అప్పులు తీరిపోయాయి. దళారీల బాధ తప్పింది. పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. చెట్లు నరుడుకు తప్ప గతంలో చెట్లు నాటారా..? కరీంనగర్‌లో ఒకప్పుడు అడవి ఉండే.. మొత్తం అమ్మేసి కరగనాకేసింగ్రు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత చట్టం తెస్తే 7 శాతం గ్రీన్ కవర్ పెరిగింది. మంచి వర్షాలు కురుస్తున్నాయి. దీన్ని మళ్లీ చెడగొడుతాం. పైరవీకారులను తెస్తాం.. భూక్జబాలు మొదలు పెడుతాం అని దందాతో కాంగ్రెస్ వస్తుంది. దయచేసి రైతాంగం, కరీంనగర్ ప్రజలు ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం, ప్రజల హక్కులు కాపాడటం కోసం. కాంగ్రెసోళ్లు 50 ఏండ్లు పరిపాలించారు. వాళ్ల కాలంలో ఏం జరిగిందో మన కండ్ల ముందరనే ఉంది. మంచి, సాగు నీళ్లు లేవు. కరెంట్ లేదు. రైతులు, చేనేతల ఆత్మహత్యలు, వలస పోవుడు వంటివి ఉన్నాయి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు, మూడు నెలలు మేధోమదనం చేసి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నాం. అదే కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని పట్టించుకోలేదు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఆంధ్రాలో కలిపారు. ప్రజలను పిట్టల్లా కాల్చి చంపారు. లక్షల మందిని జైల్లో పెట్టారు. మళ్లీ పొత్తు పెట్టుకుని 15 ఏండ్లు ఏడిపించారు. ప్రలోభాలు పెట్టే ప్రయత్నం చేశారు. మనం మొండిగా ఉన్నాం కాబట్టి రాష్ట్రాన్ని సాధించుకున్నాం. కానీ ఎవడన్నా డీలాగా ఉంటే.. అయింతా గోల్ మాల్ చేసే పరిస్థితి ఉండే. ఇటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కేసీఆర్ నిప్పులు చెరిగారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే డాక్టర్‌గా కర్తవ్యం

- ఓ పక్క రాజకీయం.. మరో పక్క సేవ కార్యక్రమం

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారగొండ వెంకటేష్ నవంబర్ 17:

ఆపదలో ఉన్న వారికి ఒక డాక్టర్ గా ఆదుకోవడమే నా ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఓ పక్క రాజకీయాల్లో పూర్తికానిమగ్నమవుతూ, నియోజకవర్గ ప్రజలకు ఏదైనా ఆపద వస్తే హక్కును చేర్చుకొని వారి ఆరోగ్య విద్యపై నిరంతరం సేవలందిస్తూ ముందుకు వెళుతున్నారు. శుక్రవారం అచ్చంపేట మండలం లింగోటం గ్రామ సమీపంలో బైకు అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలు పాలయ్యారు. డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎన్నికల సందర్భంగా వంగూరు మండలం వెళుతున్న సందర్భంలో ఓ వ్యక్తి అదుపుతప్పి తలకు బలమైన గాయం కావడంతో అక్కడ ప్రచార రథమును ఆపేసి ముందుగా బైకుపై ఉంటే కిందపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించారు. తదానంతరం మెరుగైన వైద్య కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



# మార్పు కోసం మధుయాష్కి

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యేగా 24 గంటలు అందుబాటులో స్థానికంగా ఉంటానని, ఒక్క అవకాశం ఇవ్వండి అని కోరారు. ప్రస్తుతం ఎమ్మెల్యే దౌర్జన్యాల పాల్పడుతూ, రౌడీయిజం చెలాయిస్తూ ప్రజలను బెదిరింపులు గురి చేస్తున్నాడు. తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసే వాడు ప్రజలను మోసం చేయడు అని గ్యారెంటీ ఉందా అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే దాడులు చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవాడిని తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎంత ఎదిగినా తల్లి ఒడికి చేరాలి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన నేను, నా తల్లిని చూసుకున్నట్లుగా నేను పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడం కోసం వచ్చాను మీది మాటలకు ఉచిత హామీలు ఇవ్వను, కమిట్మెంట్తో మీకు సేవ చేయడానికి వస్తున్నాను అని అన్నారు.





**ఎల్బీనగర్ కనీస మౌలిక వసతులకు దూరంగా ఉంది.**

ప్రజలకు నివాసయోగ్యంగా ఉండాల్సిన ఎల్బీనగర్ ఇంత దీనస్థితికి ఎందుకు దిగజారింది అని వాపోయారు. వ్యక్తిత్వం లేని వ్యక్తి తన అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీ మారాడు కాని అభివృద్ధి కొరకు కాదు. నాకున్న పరిచయాలతో దేశ, విదేశాలనుంచి నిధులు తెచ్చి దేశంలోనే అత్యున్నత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అవినీతి రహిత ఎల్బీనగర్ నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవస్థానం డైరెక్టర్ జూపల్లి ప్రవీణ్ మరియు అనుచరులు, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. టీజేఎస్ పల్లె వినయ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, ప్రవీణ్ రెడ్డి, రోహిత్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, వాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే
# కులగణన

నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-నవంబర్17:

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగణన చేడతామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ప్రజల కోసం ఇచ్చిన తెలంగాణ దొరల పాలయ్యిందని అన్నారు. వరంగల్ రుద్రమదేవి కూడలిలో శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా ఆ రాష్ట్రంలో ప్రతిపైసా పేదలకే వెళ్తుందన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల బ్యాంకు ఖాతాలో ప్రతి నెల రూ. 2,500 వేస్తామని. రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పారు. విద్యార్థుల చదువు, కోచింగ్ కోసం యువ వికాసం కింద రూ. 5 లక్షలు ఇస్తామని, చేయూత పథకం కింద వృద్ధులు, వితంతువులకు ప్రతి నెల రూ. 4 వేలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై తొలి మంత్రివర్గంలోనే నిర్ణయం తీసుకొని సంతకాలు పెట్టిస్తామని వివరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కేవలం కొందరి కేసమే పని చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ తన మిత్రుడు అదానీకి లబ్ధి చేకూరేలా పని చేస్తుంటే, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు లాభం చేకూరుస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఇవ్వలేదని విమర్శించారు. దళితులు, మైనారిటీలు, అణగారిన వర్గాలు లాభపడతాయని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కాంగ్రెస్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని, కేవలం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే న్యాయం జరుగుతోందని విమర్శించారు. తెలంగాణలో ముఖ్యంగా వెనుకబడిన సామాజిక వర్గాలకు అన్యాయం జరుగుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కులగణన చేపడతామని చెప్పారు. ఏఏ కులాలు వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకొని అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు

దేశంలోని పరిస్థితులను అర్థం చేసుకోవడానికి భారత్ జోడో యాత్ర చేపట్టినట్లు రాహుల్ చెప్పారు. కన్యాకుమారి మొదలుకొని కశ్మీర్ వరకు పాదయాత్ర చేశానని, ఆ సమయంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రజలను ఏ విధంగా విభజించి పాలిస్తున్నాయో అర్థమైందన్నారు. ఇండియా ప్రేమ, త్యాగం, పోరాటాలకు నిలయమని, విద్వేషాలు రగిలించే దేశం కాదన్నారు. కానీ బీఆర్ఎస్, బీజేపీ దేశాన్ని, ప్రజలను విభజించు పాలించి సూత్రాన్ని అమలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, ఒకరు ఢిల్లీలో పనిచేస్తే, మరొకరు తెలంగాణలో పనిచేస్తున్నారని, అవసరానికి రెండు పార్టీలు ఒకదానికొకటి సహకరించుకుంటున్నాయని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ నాయకులు కొన్నాళ్లు హడావిడి చేశారని, ఇప్పుడు ఎందుకు చప్పుడు చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు కుమ్మక్కు అయ్యాయని తెలంగాణలో బీఆర్ఎస్‌ను గెలిపించడానికి బీజేపీ పనిచేస్తోందని విమర్శించారు. లోక్‌సభలోనూ ఈ రెండు పార్టీలు కలిసిమెలిసి ఉన్న విషయాన్ని తాను గమనించానని చెప్పారు. బీజేపీ ప్రవేశ పెట్టిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని రాహుల్ ఆరోపించారు. అలాగే ఎంఐఎం సైతం ఆ పార్టీలకు కొమ్ముకాస్తుం దని విమర్శించారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీతో కొట్లాడుతుందో అక్కడ ఎంఐఎం అభ్యర్థులను నిలబెడుతుందని విమర్శించారు. బీజేపీ నుంచి డబ్బులు తీసుకొని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుందని మండిపడ్డారు.

# మేనిఫెస్టో విడుదల..

(మొదటి పేజీ తరువాయి..)

చీఫ్ వెల్లడించారు. దాదాపు 42 పేజీలతో రిలీజ్ చేసింది. అలాగే జాబ్ క్యాలెండర్‌ను కూడా హస్తం పార్టీ విడుదల చేసింది. గ్రూప్ -1 ఉద్యోగాల భర్తీ డేట్‌ను కూడా ప్రకటించింది. ఫిబ్రవరి 1, 2024లో ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది.

**కాంగ్రెస్ మేనిఫెస్టో ఇదే..**

- నిరుద్యోగ నిర్మూలన
- ఉద్యోగం కల్పించే వరకు రూ.4వేల భృతి
- మొదటి ఏడాదిలోనే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- మొదటి ఏడాదిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ
- 18 సంవత్సరాల పైబడి చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు
- ఎస్సీ రిజర్వేషన్ల పెంపు
- ఏబీసీడీ వర్గీకరణ
- బెల్ట్ షాపులు రద్దు
- తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఎంటి స్థలం, గౌరవ భృతి
- వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్.
- 3 లక్షల వడ్డీ లేని పంట రుణం.
- కోతుల నివారణకు జిల్లాలో స్టెరిలైజ్ కేంద్రం.
- కాళేశ్వరం అవినీతిపై సిట్టింగ్ జడ్జి విచారణ.
- చెరువుల నిర్వాహణ, మరమ్మతుల బాధ్యత నీటి సంఘాలకు అప్పగింత.
- తొలి క్యాబినెట్‌లో మెగా డీఏస్సీ
- రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు రూ. 1000 కోట్ల బడ్జెట్.
- విద్యార్థులకు ఫ్రీ ఇంటర్ నెట్.
- విద్యా రంగానికి బడ్జెట్‌లో 6 నుంచి 15 శాతం వరకు పెంపు.
- ఖమ్మం, ఆదిలాబాద్‌లో విశ్వవిద్యాలయాలు.
- వైద్య రంగం బడ్జెట్ రెట్టింపు. ధరణి స్థానంలో భూమాత పోర్టల్.
- రేషన్ ద్వారా సన్న బియ్యం, డీలర్లకు రూ. 5 వేల గౌరవ భృతి.
- లకొత్త రేషన్ కార్డులు.
- 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు.
- ఆర్టీసీని ప్రభుత్వంలో వీలీన పక్రియ
- ప్రతీ ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం.
- కళ్యాణమస్తు కింద లక్ష రూపాయలతో పాటు 10 గ్రాముల బంగారం.
- మహిళా సంఘాలకు పావులా వడ్డీ రుణాలు.
- జూనియర్ న్యాయవాదులకు మొదటి 5 సంవత్సరాలు నెలకు రూ. 5 వేల గౌరవ భృతి.
- 100 కోట్లతో జర్నలిస్ట్‌ల సంక్షేమ నిధి.
- హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల్లో జర్నలిస్టుల ఇళ్ళ సమస్యకు పరిష్కారం.
- ఎన్నారైల సంక్షేమ బోర్డ్ .
- దివ్యాంగులకు రూ. 6 వేల పెన్షన్.
- దేవాలయాలకు దూప దీప నైవేద్యం కింద నెలకు రూ. 12 వేలు

## పథకాల పేరుతో మోసం

(మొదటి పేజీ తరువాయి..)

కర్ణాటక ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారన్నారు. ఢిల్లీ నాయకులను నమ్మితే మోసపోతామని చెప్పారు. కర్ణాటకలో హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ ఆచూకీ లేదని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క సారి కూడా ఆ రాష్ట్రానికి వెళ్లలేదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కర్ణాటక దివాళా తీసిందని ఆరోపించారు. వెలుగుల దీపావళి కావాలా? దివాళా తీసిన కర్ణాటక కావాలా? అనే ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలు నిర్ణయం తీసుకునే సమయం వచ్చిందని చెప్పారు. కర్ణాటకలో ఏం జరుగుతుందో తెలంగాణ రైతులు గమనించాలన్నారు. అక్కడి ప్రజలు ప్రభుత్వంపై ఇప్పటికే యుద్ధం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గాల్లో తిరిగే పరిస్థితి లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారని విమర్శించారు.

## బీఆర్ఎస్ ప్రజలను నమ్ముకుంది

(మొదటి పేజీ తరువాయి..)

మంచిర్యాల జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ రోడ్‌షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు ఉంటే వార్త.. అదే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ కరెంటు పోతే వార్త అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ అన్నారు. గతంలో విద్యుత్ కావాలని అడిగినం.. అర్ధరాత్రి జాగారం చేసిన దుస్థితిని ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్‌షో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేశారు. దరిద్ర్య నేస్తం.. కాంగ్రెస్ హస్తం అంటూ మంత్రి కేటీఆర్ ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీజేపీలు మాట్లాడితే ఢిల్లీ, టికెట్ కావాలంటే ఢిల్లీ వెళ్లాలన్నారు. అలాంటప్పుడు ఢిల్లీ పార్టీలు తెలంగాణలో ఎందుకని ఓటర్లను ప్రశ్నించారు. ఒకసారి మీరు ఆలోచించండి.. లేకపోతే మీరు వేసే ఓటు ఢిల్లీకి వెళుతుంది.. మళ్లీ అరిగోస తప్పదంటూ హితవు పలికారు. ఎన్నికలు అనగానే అన్ని పార్టీలు వస్తాయి.. ఆగమాగం కాకుండా ఆలోచించి ఓటేయాలని ఓటర్లకు మంత్రి కేటీఆర్ సూచించారు. సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగానికి వస్తున్నారన్నారు. గతంలో ఖానాపూర్ నియోజకవర్గం ఎలా ఉండేదో.. ఇప్పుడు ఎలా ఉందో ఒకసారి ఆలోచించుకోండని అన్నారు. రాష్ట్రంలో 24 గంటలు కరెంటు ఇస్తుంటే.. రేవంత్ రెడ్డికి కరెంటు కనిపించడం లేదా ఒకసారి ఆ తీగను పట్టుకుంటే దరిద్ర్యం వదిలిపోతుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

## ప్రజలు బీఆర్ఎస్‌ని
# నమ్మే పరిస్థితిలో లేరు

- నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటుండ్రు
- స్థానికుడి గెలుపు లింగాల మండలం మొదలు
- సైనికుడు ఏం కోరుకోడు.. దేశ ప్రజల రక్షణ తప్ప..
- వంశీకృష్ణ ఏం కోరుకోడు... అచ్చంపేట ప్రజల రక్షణ తప్ప





ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి పోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 17:

ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని రాను ఎన్నికల్లో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ అన్నారు. లింగాల మండలంలో రోజురోజుకు పట్టు కోల్పోతున్న ఫామ్ హౌస్ దొంగా, గుప్త నిధులు రాజ, గుండా బాలరాజు అని విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వలస వాది బాలరాజు గత 10 సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను మభ్యపెట్టి, కొట్టడం, తిట్టడం ,బెదిరించడం తప్పా మరొకటి లేదన్నారు. అంబటిపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నుండి 30 మంది నాయకులు,కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి పార్టీలో కలిశారు. మా అచ్చంపేట ఆత్మగౌరం కాపాడాలంటే, స్థానికుడుని గెలిపించి తీరని పార్టీలో చేరిన వారు అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. వంశీకృష్ణ సమక్షంలో పార్టీ కండువాలు కప్పుతూ సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. శుక్రవారం అమ్రాబాద్ , వంగూరు మండలల్లో విస్తృతంగా పర్యటించారు ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిదులు గ్రామస్తులు, యువ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# పదిహేడు సీట్లలో బోణీ కొట్టని గులాబీ పార్టీ!

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 17)

రాష్ట్రంలో రెండుసార్లు అధికారం చేజిక్కించుకున్న బీఆర్ ఎస్.. ఇప్పటి వరకు 17 అసెంబ్లీ స్థానాల్లో మాత్రం ఖాతా తెరువలేదు. గ్రేటర్ హైద రాబాద్ పరిధిలో ని 10 నియోజకవర్గాల్లో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 సీట్లలో ఇప్పటి వరకు ఒక్కసారి కూడా ఆ పార్టీ గెలువలేదు. ఈసారి వాటిలో కొన్నింటినైనా దక్కించుకుని, బోణీ కొట్టాలని బీఆర్ఎస్ ముఖ్య నేతలు ప్రయ త్నాలు చేస్తు న్నారు. గ్రేటర్ లోని మూడు సీట్లతో పాటు ఉమ్మడి ఖమ్మంలోని ఏడు స్థానాల్లో సత్తా చాటాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మంలోని మధిర, సత్తుపల్లి, అశ్వా రావుపేట, భద్రాచలం, ఇల్లెందు, పినపాక, వైరా సీట్లలో ఇప్పటి వరకు బీఆర్ఎస్ గెలువలేదు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాలకు గాను బీఆర్ఎస్ నుంచి జలగం వెంకట్రావు (కొత్తగూడెం) ఒక్కరే గెలిచారు. పాలేరు ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా తుమ్మ ల నాగేశ్వర్ రావు విజయం సాధించారు. వైసీపీ తరఫున ఖమ్మం ఎంపీగా గెలిచిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు అదే పార్టీ నుంచి ఎమ్మెల్యే లుగా గెలిచిన మదన్ లాల్(వైరా), పాయం వెంకటే శ్వర్లు (పినపాక),




తాటి వెంక టేశ్వర్లు (అశ్వారావుపేట), కాంగ్రెస్ నుంచి గెలిచిన పువ్వాడ అజయ్ (ఖమ్మం), కోరం కనుకయ్య (ఇల్లందు) బీఆర్ఎస్ లో చేరారు.ఇక 2018 ఎన్నికల్లో వీళ్లందరికీ టికెట్లు ఇచ్చినా ఖమ్మం నుంచి ఒక్క పువ్వాడ అజయ్ మాత్రమే బీఆర్ఎస్ నుంచి గెలిచారు. 2018లో కాంగ్రెస్, టీడీపీ నుంచి గెలిచిన కందాల ఉపేందర్ రెడ్డి (పా లేరు), వనమా వెంకటేశ్వర్ రావు (కొత్తగూడెం), హరిప్రియ నాయక్ (ఇల్లందు), రేగా కాంతారావు (పినపాక), మెచ్చా నాగేశ్వర్ రావు (అశ్వా రావుపేట), సండ్ర వెంకటవీరయ్య (సత్తుపల్లి), ఇండిపెం డెంట్ గా గెలిచిన రాములు నాయక్ (వైరా) తర్వాత బీఆర్ఎస్ లో చేరారు. వీరిలో రాములు నాయక్ తప్ప మిగతా ఆరుగురికి మళ్లీ టికెట్ ఇచ్చారు. వైరాలో మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ ను పోటీకి దిం చారు. ఇప్పటి వరకు ఖాతా తెరువని ఈ ఏడు స్థానాలకు గాను కనీసం నాలుగైదు చోట్ల ఈసారి ఎలాగైనా గెలవాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని గోషామహల్, ఎల్బీ నగర్, మహేశ్వరం నియోజకర్గాలతో పాటు ఫ్రెండ్లీ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నాంపల్లి, చార్మినార్, చాంద్రాయణగుట్ట, కార్వాన్, మలక్ పేట, బహదూర్ పురా, యాకత్ పురా స్థానాల్లోనూ బీఆర్ఎస్ ఖాతా తెరువలేదు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సబితా ఇంద్రారెడ్డి(మహేశ్వరం), సుధీర్ రెడ్డి(ఎల్బీనగర్) బీఆర్ఎస్ లో చేరారు. సబితను మంత్రివర్గంలోకి తీసుకోగా, సుధీర్ రెడ్డికి మూసీ రివర్ ఫ్రంట్ చైర్మన్ పదవి ఇచ్చా రు. ఆ ఇద్దరు నేతలు ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ రెండు సీట్లలో గెలిచి తీరా లనే పట్టుదలతో పని చేస్తున్నారు. వీటితో పాటు గోషామహల్ లోనూ గెలవాలని ప్రయత్నిస్తున్నారు. ఎంఐఎం తమకు ఫ్రెండ్లీ పార్టీ కాబట్టి ఆ స్థానాల్లో పోటీ నామమాత్రమేనని కేసీఆరే స్వయంగా చె ప్పారు. ఇటీవల టీడీపీ అధ్యక్షుడు కాసాని బీఆర్ఎస్ లో చేరిన సమయంలోనూ కేసీఆర్ ఇదే విషయం చెప్పారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ సీట్లు ఉంటే ఏడు సీట్లు ఎంఐఎం గెలుస్తుందని, వాటిని మినహాయిస్తే 112 సీట్లలో మాత్రమే పోటీ పడుతున్నామని తెలిపారు. ఈ లెక్కన ఇప్పటి వరకు బీఆర్ఎస్ బోణీ కొట్టని 17 సీట్లకు గాను 10 స్థానాల్లో మాత్రమే గెలిచేందుకు గులాబీ నేతలు ప్రయత్నిస్తున్నారు.

# కోరుట్లలో గట్టి పోటీ ఇస్తున్న అర్వింద్

- పసుపు బోర్డు కలసి వస్తుందన్న భరోసా
- ముత్యంపేట ఫ్యాక్టరీని తెరిపిస్తానంటూ హామీ

(నేటి ఫోకస్ న్యూస్-జగిత్యాల, నవంబర్17)

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో గట్టి పోటీతప్పేలా లేదు. మూడు ప్రధాన పార్టీల నుంచి సీనియర్ నేతల వారసులు బరిలో ఉండడంతో పోటీ ఆసక్తి రేపుతోంది. అన్నింటికి మించి ఎంపి ధర్మపురి అర్వింద్ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగడంతో ఆసక్తి పెరిగింది. ప్రధాని మోడీతో పసుపుబోర్డు ప్రకటించడంతో ఆయనలో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. ఇక్కడ పసుపు రైతులు కూడా అధికంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశంగా చూడాలి.ధర్మపురి అర్వింద్ ఈసారి ఎమ్మెల్యేగా బీజేపీ నుంచి కోరుట్ల బరిలో నిలిచారు. ఇక్కడ బీజేపీ టికెట్ కోసం సీనియర్ నేత సురభి భూమ్ రావు కొడుకు నవీన్, డాక్టర్ జేఎన్ వెంకట్ పోటీపడ్డారు. కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటన చేయడంతో అర్వింద్ కోరుట్ల నియోజకవర్గాన్ని ఎంచుకొని రంగంలోకి దిగారు. ఎంపీగా గడిచిన నాలుగున్నరేండ్లలో చేసిన అభివృద్ధి, కేంద్రం నుంచి విడుదల చేయించిన నిధులు, పసుపు బోర్డు ఏర్పాటు లాంటి అంశాలపై ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కేంద్రాన్ని ఒప్పించి, రాష్ట్రానికి పసుపుబోర్డు తెచ్చానని చెప్పు కుంటున్నారు. ఈ పసుపు బోర్డే తనను గెలిపిస్తుందనే ఆశతో అర్వింద్ ఉన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇస్తున్నారు. కొత్తగా ఫ్యాక్టరీల ఏర్పాటు చేయించి, స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తానంటున్నారు. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు కొడుకు డాక్టర్ సంజయ్కుమార్, కాంగ్రెస్ నుంచి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు కొడుకు నర్సింగరావు పోటీ చేస్తున్నారు. పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఓట్లుగా మలచుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానన్న హామీని కేసీఆర్ నిలబెట్టుకోలేకపోవడాన్ని ఈ ఇద్దరూ ఎత్తిచూపుతున్నారు. ఇటీవల పసుపు బోర్డు ఏర్పాటుపై కేంద్రం ప్రకటన చేయడంతో దానిని బీజేపీ అభ్యర్థి అర్వింద్ ప్రచారాస్త్రంగా మలుచుకున్నారు. జువ్వాడి రత్నాకర్ తనయుడు జువ్వాడి నర్సింగరావు గత ఎన్నికల్లో కోరుట్ల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బరిలో నిలిచారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నారు. తన తండ్రి రత్నాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు, తీసుకొచ్చిన వెటర్నరీ కాలేజీ, డిగ్రీ కాలేజీ గురించి పదేపదే ప్రస్తావిస్తున్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్ కోసం రైతుల పక్షాన చేసిన పోరాటం నర్సింగరావుకు కలిసి వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. కోరుట్లలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటనతో పాటు, పాదయాత్రలో ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీని రీఓపెన్ చేయిస్తామని రేవంత్రెడ్డి ప్రకటన ఓట్లు తెచ్చి పెడుతాయని చెబున్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క, ఆమె కొడుకు కరంచంద్తో పాటు, సీనియర్ నేతలు కల్వకుంట్ల



సుజిత్ రావు, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల కాంగ్రెస్టికెట్ ఆశించి భంగపడ్డారు. వీరంతా నర్సింగరావుకు ఏమేరకు సహకరిస్తారనేదానిపై కాంగ్రెస్ విజయావకాశాలు ఆధా రపడి ఉన్నాయి. దీంతో అసంతృప్త నేతలందరినీ పిలిపించుకున్న పార్టీ పెద్దలు, నర్సింగరావు గెలుపు కోసం పనిచేయాలని, అధికా రంలోకి వచ్చాక సముచిత స్థానం కల్పిస్తామని బుజ్జగిస్తున్నట్లు తెలు స్తున్నది. ప్రస్తుత ఎమ్మెల్యే, తండ్రి విద్యాసాగర్ రావుతో కలిసి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ కొంత కాలంగా కోరుట్ల బీఆం^ఎస్లో యాక్టివ్గా పనిచేస్తున్నారు. ఫ్రీ హెల్త్ క్యాంపులు పెట్ట డంతోపాటు ఉద్యోగ మేళాలు పెట్టి గుర్తింపు పొందారు. స్థానికంగా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తూ డిస్కౌంట్ల డాక్టర్గా పేరు ఉంది. వీటితోపాటు ఎమ్మెల్యేగా తండ్రి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు తనని గెలిపిస్తాయని సంజయ్ భావిస్తున్నారు. షుగర్ ఫ్యాక్టరీ రీఓపెన్ చేయించకపోవడం బీఆర్ఎస్కు మైనస్గా కనిపిస్తోంది. రైతులతో పాటు, మైనార్టీల ఓట్లు ఎక్కువగా చీలిపోయే అవకాశం ఉందనే చర్చ జరుగుతున్నది.

## అభ్యర్థులను నీడలా ఫాలో అవుతున్న షాడో టీంలు!

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 17)

ఎలక్షన్ కోడ్ అమలుపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రచారాలు, సభ లు, సమావేశాలప్పుడు ఎలక్షన్ కమిషన్(ఈసీ) నిబంధనలు పాటించనోళ్లపై కేసు లుపెడుతున్నారు. ఇందుకు అభ్యర్థుల వెంట ఇద్దరు కానిస్టేబుల్స్తో పాటు షాడో టీమ్స్ ఏర్పాటు చేశారు. ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్స్తో నిఘా పెట్టారు. నామినేషన్స్ ఉపసంహరణ ముగిసిన తర్వాత ప్రధాన పార్టీల అభ్యర్థులను, వారి అనుచరులను నీడలా అనుసరిస్తున్నారు. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్ లోని 3 కమిషనరేట్ల పరిధిలో 120 షాడో టీమ్స్ పనిచేస్తున్నాయి. ఒ క్కో టీమ్లో ఇద్దరు కానిస్టేబుల్స్.. అభ్యర్థులను నిరంతరం ఫాలో చేస్తూ కార్యకర్తలతో కలిసి ప్రచా రాలు, రోడ్ షోలలో పాల్గొంటున్నారు. ఎప్పటికప్పుడు రిపోర్ట్ను స్థానిక డీసీపీలు, రిటర్నింగ్ఆఫీసర్, ఈసీకి ఆన్లైన్లో పంపిస్తున్నారు. ఉల్లంఘించేవాళ్లపై కేసులు పెడుతున్నారు.ఈ సీక్రెట్ ఆపరేషన్ లో ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారంలో కార్యకర్తలతో పాటు పోలీసులు కూడా కలిసిపోతున్నారు. ని యోజకవర్గాల పార్టీ ఆఫీసులలో రాత్రీపగలు మఫ్టీలో తిరుగుతున్నారు. అభ్యర్థుల ప్రోగ్రామ్స్ వివరా లతో పాటు డబ్బుల పంపిణీ, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఇస్తున్న గిఫ్టలను గుర్తించి ఈసీకి సమాచారం చేరవేస్తున్నారు. స్థానిక బూత్ లెవల్ కార్యకర్తల వివరాలను సేకరిస్తున్నారు. డబ్బు పంపిణీకి ఎక్కువగా అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి రిపోర్ట్ సిద్ధం చేస్తున్నారు. ప్రచార రథాలు, జెం డాలు, రోడ్షోలు, ఇంటింటి ప్రచారం ఇలా అభ్యర్థులు పాల్గొనే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి సమాచారం పోలీసులు సేకరిస్తున్నారు. వివాదాస్పద కామెంట్లు, గొడవలను రికార్డ్ చేస్తున్నా రు. నేతల రోజువారీ ఖర్చులను తెలుసుకుంటున్నారు. హవాలా క్యాష్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధిం చిన వివరాలపైనా నిఘా వేశారు. ప్రచారాల్లో న్యూసెన్స్ కు పాల్పడేవారిపైనా కేసులు ఫైల్ చేస్తు న్నారు. ఇలా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి 43 కేసులు పెట్టారు.

## తెలంగాణ యువకుల ప్రాణాలు తీసుకున్న కాంగ్రెస్ నాయకులు స్వాగతం

### శంషాబాద్లో కాంగ్రెస్కు వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు

(నేటి ఫోకస్ న్యూస్--హైదరాబాద్,నవంబర్17)

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. పలు నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి జయపుర వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా ఎయిర్పోర్ట్ సమీపంలో పోస్టర్లు, బ్యానర్లు వెలిశాయి. తెలంగాణ బిడ్డల ప్రాణాలు బలితీసుకున్న కాంగ్రెస నాయకులకు స్వాగతమంటూ వాటిలో పేర్కొన్నారు. రాహుల్ గాంధీతోపాటు తెలంగాణ అమరులు శ్రీకాంత చారి, వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య పలువురి ఫొటోలను బ్యానర్లలో ప్రచురించారు. పొలిటికల్ టూరిస్టు రాహుల్ గాంధీకి స్వాగతం. 10 హెపీ మోటార్ వాడే రైతులు కాంగ్రెస్కి ఓటు వేస్తారు. ఆ మోటార్ వాడని రైతులు బీఆర్ఎస్కి ఓటేస్తారంటూ గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. కాగా, తెలంగాణ ఉద్యమంలో జరిగిన బలిదానాలను కాంగ్రెస్ పార్టీ మరోసారి దారుణంగా అవమానించింది. సారీ అన్న ఒక్క మాటతో అమరుల ఆత్మలు ఘోషించేలా చేసింది. తెలంగాణ ఉద్యమంతో ఆటలాడిన నాటి కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నేత పీ చిదంబరం.. మరోసారి తెలంగాణ అమరుల త్యాగాలను పూచికపుల్లలా తీసిపడేశారు. బలిదానాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదని తేల్చి పడేశారు. ప్రజా ఉద్యమాల్లో ప్రజల మరణాలు సహజమని తేలిగ్గా చెప్పేశారు. 'ఆత్మహత్య అనేది దురదృష్టకర ఘటన. ప్రజా ఉద్యమంలో కొంతమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అందుకు సారీ. కానీ ఆ ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదు' అని ప్రకటించారు. నిజానికి తెలంగాణ ఉద్యమంలో వందలమంది తెలంగాణ బిడ్డల ఆత్మహత్యలకు ఈ చిదంబరమే కారకుడు. 2009లో తెలంగాణ ఏర్పాటు ప్రకటన చేసి.. అంతలోనే సమైక్యవాదుల లాబీయింగ్కు భయపడి వెనక్కు తీసుకొన్నారు. ఈ రెండు ప్రకటనలు చేసింది చిదంబరమే. ఆయన ప్రకటన వల్లనే నిర్వేదంలోకి వెళ్లిన అనేకమంది తెలంగాణ ఉద్యమకారులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఆ బలిదానాలపై కనీస విచారం వ్యక్తంచేయకుండా 'సారీ' అన్న ఒక్క మాటతో తేల్చిపడేశారు. నిజానికి తెలంగాణ బిడ్డల ఆత్మహత్యలకు కేంద్రానికి ఎంత బాధ్యత ఉన్నదో.. చిదంబరానికి కూడా అంతే బాధ్యత ఉన్నది.

## బీఆర్ఎస్కు ఫిలి ఛాంబర్ మద్దతు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్17)

బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్కు మద్దతు తెలిపాలని నిర్ణయించుకున్నట్లు ఫిలించాంబర్ అధ్యక్షుడు రామకృష్ణగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదేళ్లుగా చిత్ర పరిశ్రమకు సహాయ సహకారాలు అందిస్తున్నందున..సినీ కార్మికులందరూ ఈనెల 30న జరిగే పోలింగ్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతునిస్తూ, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. టికెట్ రేట్లు, స్పెషల్షో, షూటింగ్ లొకేషన్కు అనుమతులు..ఇలా చిత్రపరిశ్రమకు ఏ అవసరం ఉన్నా.. ప్రభుత్వం తరఫున మంత్రులు కేటీఆర్, హరీష్రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాసగౌడ్, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, పద్మారావుగౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు వెంటనే స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో నటుడు సత్యప్రకాష్, నిర్మాతలు గురురాజ్, సాగర్, కాచం సత్యానారాయణ, రమేష్ నాయుడు, ఈవీఎం చారి, డైరెక్టర్లు బందూక్ లక్ష్మణ్, నర్సింహ పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ స్వీప్ ఖాయం..

- బిఆర్ఎస్ అక్రమాలతో ప్రజల్లో ఆగ్రహం
- ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధం: షబ్బీర్ అలీ

(నేటి ఫోకస్ న్యూస్-నిజామాబాద్,నవంబర్17)

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేస్తుందని ఆ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. ఉమ్మడి నిజా మాబాద్లో కాంగ్రెస్ గెలుపు ఖాయ మన్నారు. కామారెడ్డిలో కెసిఆర్ పోటీతో ఓటమి ఖాయమని ప్రజలు తేల్చేయబో తున్నారని అన్నారు. గజ్వేల్లో ఓటమి భయంతోనే ఇక్కడ పోటీకి దిగారని, మాస్టర్ ప్లాన్ సక్సెస్ కాకపోవడంతో ఇక్కడ నేరుగా తిష్టవేయాలన్న వ్యూహంతో వస్తున్నారని ప్రజలు, రైతులు భయంతో ఉన్నారని షబ్బీర్ అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని, ఆ పార్టీకి 20 సీట్లు కూడా రావన్నారు. శుక్రవారం అర్బన్ నియోజ కవర్గంలో ఉదయమే ఆయన పలువురిని కలసి ఓట్లు అభ్యర్థించారు. కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తానని తన కల్వ కుంట్ల ఫ్యామిలీనే బంగారు కుటుంబం చేసుకున్నడు. కాళేశ్వరం రీడిజైన్ పేరుతో రైతులను ఆగం చేసి, రూ.లక్ష కోట్లు దండుకున్నడు. తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడితే ఆయన ఇంట్లోనే ఆరుగురికి ఉద్యోగాలు ఇచ్చు కున్నడని విమర్శించారు. ఇంటింటికీ నీళ్లు ఇవ్వకుంటే ఓట్లు



అడగనన్న కేసీఆర్.. పాత వాటర్ ట్యాంకులకు రంగులద్ది ఇవే మిషన్ భగీరథ ట్యాంకులు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిషన్ భగీరథ పేరిట రూ.40 వేల కోట్లను కేసీఆర్ దోచుకున్నారన్నారు. చిన్న రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందనుకుంటే కేసీఆర్ అవినీతి మయం చేశారన్నారు. పేదలకు డబుల్ బెడ్రూమ్లు ఇవ్వలేదు కానీ.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సడ్డకుని కుమారుడికి ఒకొక్కరికి 100 ఎకరాల్లో ఫామ్ హౌస్లు కట్టించారని ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలు అవినీతి, అక్రమాలు, దోపిడీ, దౌర్జన్యాలతో ప్రజలు విసుగు చెం దారని అన్నారు. ప్రజలు మార్పు కోరు కుంటున్నారని, అందుకే ఈ ఎన్నికల్లో బిఆర్ ఎస్ను ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం ఉద్యోగులు, రైతులు, జనం చనిపోవద్దని, పార్లమెంట్లో గళం విప్పింది కాంగ్రెస్ నేతలని గుర్తుచేశారు. అందుకే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేస్తుందని షబ్బీర్ అలీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని, ఆ పార్టీకి 20 సీట్లు కూడా రావన్నారు.

## గ్యారంటీ గాంధీలు ప్రజలకు క్షమాపణలు చెప్పినా వారి పాపాలకు ప్రాయశ్చిత్తం ఉండదు

- ఎమ్మెల్సీ కవిత

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్17:

తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఏళ్లు పోరాడిన సరైన సమయంలో స్పందించకపోవటంతో అనేక మంది యువకులు ప్రాణాలు తీసుకున్నారని వారి ప్రాణాలు పోవటానికి కాంగ్రెస్ పార్టీ అలసత్వమే కారణమని ఎంఎల్సి కవిత ఆరోపించారు. సోనియా, రాహుల్ గాంధీలు అమవీరుల స్థూపం ముందు మోకరిల్లినా వారి పాపాలకు ప్రాయశ్చిత్తం ఉండదని కవిత అన్నారు. పదేండ్లలో ఒక్కసారి కూడా గాంధీ కుటుంబానికి వందలాది తల్లుల కడుపు కోత గుర్తురాకపోవడం బాధాకరమన్నారు.ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా అంటూ నిలదీశారు. గ్యారంటీలకు గాంధీలు, క్షమాపణలకు బంట్రోతులా అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆక్షేపించా రు.'గ్యారంటీలకు గాంధీలు, క్షమాపణల కు బంట్రోతులా! ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా? పదేండ్లలో ఒక్కసారి కూడా మీ కుటుంబానికి వందలాది తల్లుల కడుపు కోత గుర్తు రాకపోవడం బాధాకరం!. ఈ గడ్డమీద జోడోయాత్రలు చేసి ఒక్కసారి కూడా జై తెలంగాణ చెప్పకపోవడం దారుణం. ఈ రోజుకీ మీకు అమరవీరుల స్థూపానికి దారి తెలియకపోవడం అత్యంత బాధాకరం. సోనియా, రాహుల్ గాంధీలు అమరవీరుల స్థూపం ముందు మోకరిల్లినా మీ పాపాలకు ప్రాయశ్చిత్తం ఉండదు!' అని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

# ముషీరాబాద్లో ముక్కోణపు పోటీ

- ఎంపిగా ఉన్న పరిచయాలతో అంజన్ దూకుడు
- రెండోసారి గెలుపుకోసం ఎమ్మెల్యే ముఠాగోపాల్ యత్నం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్17:

నగరం నడిబొడ్డున అతి ముఖ్యమైన అసెంబ్లీ సెగ్మెంట్ ముషీరాబాద్ నియోజకవర్గంలో పోటీ తీవ్రంగా ఉంది. ప్రధానంగా కాంగ్రెస్ అబ్యర్థి అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ మధ్య పోటీ ఉంది. బిజెపి అభ్యర్థి పూజరాజు ఉన్నా పెద్దగా ప్రభావం చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇకపోతే ఎంపిగా గతంలో ఉన్న అంజన్ కుమార్ యాదవ్ ఇప్పుడు అభ్యర్థిగా దిగడంతో తనకున్న పరిచయాలతో దూసుకుపోతున్నారు. ఒకప్పుడు ఇక్కడ బిజెపి నేత లక్ష్మణ్ గెలిచారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే ప్రాంతం కావడంతో కార్మికులు, మైనార్టీలు ఎక్కువగా నివసిస్తుంటారు. ఎన్నికలేవైనా వీరే ఓట్లే కీలకంగా ఉంటాయి. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిస్తే మంత్రి పదవి ఖాయం అనే సెంటిమెంట్ కూడా ఉంది. మాజీ సీఎం టి.అంజయ్య, శ్రీపతి రాజేశ్వర్, కోదండరెడ్డి, నాయిని నర్సింహారెడ్డి వంటి నేతలు ఇక్కడ నుంచి పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ప్రధాన పార్టీలు ముషీరాబాద్ సెగ్మెంట్ ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ సిట్టింగ్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠాగోపాల్ రెండోసారి గెలవాలనే పట్టుదలతో ఉన్నారు. కాగా 2004, 2009లో సికింద్రాబాద్ ఎంపీగా రెండుసార్లు గెలిచిన అంజన్కుమార్యాదవ ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఆయన ఎంపీగా చేసినప్పుడు ఈ నియోజకవర్గం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోనే ఉండడంతో ఆయనకు పూర్తి అవగాహన ఉందంటున్నారు. బీజేపీ జాతీయ నేత, ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ఆశీస్సులతో ప్రస్తుతం పూసరాజు ఆ పార్టీ తరఫున తన అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో ఉన్నారు. ముషీరాబాద్లో అధికంగా పేద, మధ్యతరగతి కుటుంబాల వారే నివసిస్తుంటారు. దాదాపు అన్ని బీసీ కులాల వారు ఉంటారు. ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీలు కూడా ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో అధికంగానే ఉన్నారు. ఇక్కడి నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ముఠాగోపాల్ 2018 ఎన్నికల్లో మళ్లీ బరిలో నిలిచి తొలిసారి గెలిచారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అంజన్ కుమార్ కొడుకు అనిల్కుమార్యాదవ్, బీజేపీ నుంచి పోటీ చేసిన కె. లక్ష్మణ్ ఓటమిచెందారు. నియోజకవర్గంలోని భోలక్ పూర్, బంగ్లాదేశ్, రాంనగర్, దయారా మార్కెట్, అడిక్మెట్ తదితర ప్రాంతాల్లో ముస్లిం ఓటర్లు అధికంగా ఉన్నారు. అశోక్నగర్, ముషీరాబాద్, గోల్కొండ చౌరస్తా తదితర ప్రాంతాల్లో క్రిస్టియన్ ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. అభ్యర్థి గెలుపులో వీరి ఓట్లే కీలకంగా ఉంటాయి. ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గెలిపిస్తుందనే ధీమాతో అంజన్ కుమార్ ఉన్నారు. అంతేకాకుండా ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గంపై తనకు పూర్తి అవగాహన ఉందని, ఇక్కడి ప్రజల సమస్యలను తెలిసిన వాడినని చెప్పుకుంటున్నారు. తనకు గెలుపునకు వస్తే ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందంటున్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్పై ఉన్న వ్యతిరేకత కూడా తనకు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు. కాంగ్రెస్? ఆరు గ్యారంటీ పథకాలు తనకు కలిసి వచ్చే అంశాలని కూడా ఆయన నమ్ముతున్నారు. సెగ్మెంట్?లోని యాదవుల ఓట్లు తనకే పడతాయని, బీసీ కులాలు, మైనార్టీ ఓటర్లు కాంగ్రెస్ వైపు ఉండడం కూడా తనకు కలిసివస్తుందని నమ్ముతున్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా పని చేసిన రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ప్రస్తుతం జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన ఆశీస్సులతోనే పార్టీ నుంచి టికెట్ దక్కించుకున్న పూస రాజు ఈసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పూస రాజు తండ్రి పూస స్వామి గతంలో కాంగ్రెస్లో కీలక నేతగా కొనసాగారు. ఆయనకు ఇక్కడున్న పలుకుబడి రాజుకు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు. బీజేపీకి బలమైన కేడర్ ÷-ఉండడంతో గెలుపుపై ధీమాతో ఉన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పథకాలు, రాష్ట్రంలోని ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత కలిసి వస్తుందని పూస రాజు చెబుతున్నారు. కేసీఆర్ ఇమేజ్, ప్రభుత్వ పథకాలే తనను గెలిపిస్తాయన్న ధీమాతో ముఠా గోపాల్ ఉన్నారు. 2 నెలలుగా ప్రచారం కొనసాగిస్తూ.. తను చేసిన అభివృద్ధి పనులతో ప్రజల్లోకి వెళ్తున్నారు.

నేటి ఫోకస్ న్యూస్




# డీప్ ఫేక్ వీడియోలతో ఇబ్బందులు

## మొన్న రష్మిక, కాజోల్.. నేడు కత్రినా కైఫ్..




**నిన్న రష్మిక, కత్రినా,** నేడు కాజోల్ డ్రెస్ ఛేంజింగ్ వీడియో ఇదిగో అంటూ నెట్టింట ఓ వీడియో వైరల్ అవుతోంది. ఇటీవల నేషనల్ క్రష్ రష్మిక మందన్నా డీప్ ఫేక్ వీడియో ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే! బ్రిటీష్ ఇండియన్ విమెన్ ఇనఫ్లూయెన్సర్ జారా పటేల్ డీప్ నెక్ ధరించిన ఓ వీడియోకి ఎఐ టెక్నాలజీ ద్వారా రష్మిక ఫేస్‌ను జోడించి నెట్టింట వైరల్ చేసిన సంగతి తెలిసిందే! ఈ విషయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సినీ రాజకీయ ప్రముఖులు రష్మికకు మద్దతుగా నిలిచారు. అది మరువక ముందే కత్రీనా కైఫ్‌కు సంబంధించిన మరో వీడియో వైరల్ అయింది. తాజాగా మరో బాలీవుడ్ హీరోయిన ఎఐ టెక్నాలజీకి టార్గెట్ అయింది. ఎఐ ఆకతాయిలు కాజోల్ డీప్ ఫేక్ వీడియో క్రియేట్ చేశారు. ఇంగ్లిష్ సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ రోజీ బ్రీన్ ఈ ఏడాది జూన్ లో 'గెట్ రెడీ విత్ మి' అంటూ ఓ వీడియో పోస్ట్ చేసింది. ఆ వీడియోకు కాజోల్ ముఖాన్ని మార్ఫింగ్ చేసి 'కాజోల్ డ్రెస్ ఛేంజింగ్ వీడియో' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ కావడంతో పలువురు నెటిజన్లు కాజోల్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎఐ టెక్నాలజీ సెలబ్రిటీలకు తీవ్ర భయాందోళనకు గురి చేస్తోందని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. కొద్ది రోజులు క్రితం రష్మిక విషయంలో ఇదే జరిగితే.. టెక్నాలజీని ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్నారంటూ అబితాబ్ బచ్చ న్ నాగచైతన్య, విజయ్ దేవరకొండ, కీర్తి సురేశ్ వంటి స్టార్లు స్పందించి, ఇలాంటి చర్యలకు పాల్పడేవారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఐటీ శాఖ కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసింది.



## ప్రపంచ కప్ పక్కా మనదే..

**ఐసీసీ వన్డే ప్రపంచకప్** ఫైనల్‌కు చేరింది. ఆదివారం (నవంబర్ 19) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్ ? ఆస్ట్రేలియా మధ్య ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఫైనల్స్ కావడంతో క్రికెట్ అభిమానులే కాదు.. అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ మ్యాచ్‌కు స్వయంగా హాజరై వీక్షించే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఫైనల్స్‌పై తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ వంత శాతం గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం భారత్ ? న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీఫైన్సల్ మ్యాచ్‌ను రజినీకాంత్ వాంఖడే స్టేడియంలో స్వయంగా కుటుంబ సమేతంగా వీక్షించిన విషయం తెలిసిందే. అనంతరం చెన్నై చేరుకున్న సూపర్ స్టార్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఫైనల్స్‌లో భారత్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 'న్యూజిలాండ్‌తో జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లో మొదట కాసేపు టెన్షన్ పడ్డాం. మొదటి గంటన్నర చాలా ఆందోళనకు గురయ్యాం. ఆ తర్వాత వరుసగా వికెట్లు పడిపోవడంతో గేమ్ మనకు అనుకూలంగా మారింది. ఈ సారి ప్రపంచకప్ మనదే. ఫైనల్స్‌లో వంద శాతం ఖచ్చితంగా భారత్ గెలుస్తుంది' అని ధీమాగా చెప్పారు.



## కొత్త వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు ఆర్య..

వైవిధ్యభరితమైన సినిమాలు చేస్తూ? తనకంటూ సౌత్ ఇండస్ట్రీలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో ఆర్య.. ఇక ఆర్య నటించిన తమిళ సినిమాలు తెలుగులో కూడా డబ్ అయ్యి మంచి విజయం సాధించాయి. అయితే ఆర్య ఓ కొత్త వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా వెబ్‌సిరీస్ 'ది విలేజ్'. మిలింద్ రాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ వెబ్ సిరీస్ విడుదల కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సిరిస్ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఆర్య తన ఫ్యామిలీతో కలిసి రోడ్ ట్రిప్ కి వెళుతుండగా వారి వాహనం పాడవ్వడంతో ట్రైలర్ మొదలవుతుంది. ఇక ట్రైలర్ గమనిస్తే.. తన ఫ్యామిలీతో కలిసి ఆర్య ఒక భయంకరమైన గ్రామంలో చిక్కుకుంటాడు. అయితే అక్కడున్న వింత మనుషుల నుంచి తన ఫ్యామిలీని రక్షించుకునేందుకు ఆర్య ఎలాంటి సాహసాలు చేస్తాడు అనేది సిరీస్ స్టోరీ. ఇక తొలిసారి గ్రాఫిక్ నవల ఆధారంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సిరీస్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో నవంబరు 24న స్ట్రీమింగ్ కానుంది.

## సంక్రాంతి వెంకటేశ ఫ్యాన్స్‌కు డబుల్ పండగ

**టాలీవుడ్ హీరో వెంకటేశ్** టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం సైంధవ్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వెంకటేశ్ 75వ సినిమాగా వస్తోన్న ఈ చిత్రానికి హిట్ ఫేం శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13నతెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తాజాగా సైంధవ్ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ట్రాక్‌ను నవంబర్ 21న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. సైంధవ్ ఫస్ట్ సింగిల్ త్వరలోనే అంటూ వెంకీ అండ్ టీం చిల్ అవుట్ మూడ్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్‌లో సాగే మిషన్ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. ఇప్పటికే మేకర్స్ సైంధవ్ పాత్రలను పరిచయం చేస్తూ లాంఛ్ చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. సైంధవ్‌లో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా, రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీవుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో కనిపించనున్నారు. సైంధవ్ గ్లింప్స్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. సైంధవ్ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.



## అది నా చిన్నప్పటి కల



**టాలీవుడ్‌లో వరుస** చిత్రాలతో దూసుకెళ్తుంది శ్రీలీల. ఓ పక్క టాప్ హీరోలతో సినిమాలు చేస్తూనే ఎంబీబీఎస్ కూడా చదువుతోంది. గత నెల 'భగవంత కేసరి' చిత్రంలో విజ్జి పాపగా అలరించిన శ్రీలీల ఈ నెల 'ఆదికేశవ' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించనుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు చెప్పింది. ఎంబీబీఎస్ చదవడం గురించి తెలిపింది. "డాక్టర్ కావాలన్నది చిన్నప్పటి కల. డాక్టర్ అవుతానని ఇంట్లో వాళ్లకు మాటిచ్చా. ఆ మాట నిలబెట్టుకుంటా. నటిగా ఉంటూనే ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు రెడీ అవుతున్నా. నటిగా ప్రేక్షకులను అలరించటాన్ని, వేలమంది అభిమానుల అభిమానాన్ని పొందటాన్ని అదృష్టంగా భావిస్తున్నా. దాంతోపాటు డాక్టర్ కావడం అనేది నా తొలి ప్రాధాన్యం. అయితే నా ఒపీనియన్ ప్రకారం.. ప్రతి అమ్మాయికీ వృత్తిపరంగా అలాంటి బ్యాకప్ తప్పక ఉండాలి. నటిగా నా అభినయంతో.. లేదంటే వైద్యురాలిగా చికిత్స అందించడం ద్వారా ప్రజల స్వాంతన ఇవ్వాలనుకుంటున్నా" అని తెలిపారు. ప్రస్తుతం 'ఆదికేశవ', 'గుంటూరు కారం', 'ఉస్తాద్ భగతసింగ్', 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాల్లో నటిస్తున్నారు. వైష్ణవ్ తేజ్ హీరోగా నటించిన 'ఆదికేశవ' నవంబర్ 24న విడుదల కానుంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడు.